# మక్తగూడ గ్రామంలో ఘనంగా మైసమ్మ, పోచమ్మ బోనాలు

- అమ్మ దయ ప్రజలందరిపై ఉండాలి
- మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 09, నేటి శుభోదయ**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీలో పరిధిలోని అమ్మవారి ఆశీస్సులు,దయ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కల గాలని పంటలు సంపూర్తిగా పండాలని వర్షాలు బాగా కుర వాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆకాంక్షించారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పోచమ్మ,మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మ వారికి ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను,కాట్న యశోద, కాసారం శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ ఎక్కుతుండగా మొబైల్ చోరీ

- బ్యాంక్ ఖాతా నుంచి రూ.1.55 లక్షలు మాయం!
- కొత్తూర్‌లో ఘటన గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**షాద్ నగర్, ఆగస్టు 09, నేటి శుభోదయ**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలంలో బస్‌స్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న సమయంలో ఓ వ్యక్తి మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసి అనంతరం అదే ఫోన్‌కు సంబంధించిన బ్యాంకింగ్ వివరాలను ఉపయోగించి ఖాతా నుంచి రూ.1.55 లక్షలు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసిన ఘటన కొత్తూర్‌లో కలకలం రేపింది.వివరాల ప్రకారం కొత్తూర్ గ్రామంలోని మల్లికార్జున కాలనీకి చెందిన లింగాల జగన్ గౌడ్ (తండ్రి బుచ్చయ్య) ఈ నెల 21న ఉదయం 9 గంటల సమయంలో విధులకు వెళ్లేందుకు కొత్తూర్ బస్‌స్టాండ్‌కు చేరుకున్నారు ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఆయన మొబైల్ ఫోన్‌ను చోరీ చేసి అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు అనంతరం జూలై 23 నుంచి 26వ తేదీ వరకు ఆయన బ్యాంకు ఖాతా నుంచి వేర్వేరు బ్యాంకు ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ.1,55,000 బదిలీ అయినట్లు గుర్తించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మొబైల్ చోరీకి బ్యాంకు ఖాతా నుంచి నగదు బదిలీకి సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు ఆన్‌లైన్ లావాదేవీల వివరాలను సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆషాఢ మాసం బోనాల సందర్భంగా పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద గుప్తా



**కొత్తపేట, ఆగస్టు 09, నేటి శుభోదయ :** ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా ఎల్.బీ నగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్‌లో పలు దేవాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ ,మరియు కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుగ్గారపు వరుణ్ చంద్ర,ఎల్.బి నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామలేటి సాయిరాం, ఠాగూర్ అశ్విని సింగ్, మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంశీ,శ్వేత,నాగవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో సామాజిక బాధ్యత పెరుగుతుంది

## - బొమ్మరెడ్డిగూడెం లోశ్రమ దానం



**అందోల్, ఆగస్టు 09, నేటి శుభోదయ :** బొమ్మరెడ్డిగూడెం గ్రామంలోని భవానీమాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద గ్రామస్తులు శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా తమ శారీరక శ్రమను అందించడమే శ్రమదానం అని అన్నారు. శ్రమదానం ద్వారా గ్రామ ప్రజల్లో ఐక్యత, సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలిపారు.గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని చెప్పారు. పాఠశాలలు, దేవాలయాలు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, నర్సరీల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఆదివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు."మన గ్రామం – మన బాధ్యత" అనే భావనతో ప్రజలందరూ శ్రమదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జైపాల్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మూడ్ గోపాల్, సుభాష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మూడ్ రాములు, జాదావత్ సర్వన్, మెగావత్ రాములు, రూప్ల నాయక్, సంతోష్ మహారాజ్, విగేష్, కిషన్, మూడ్ నరేందర్, ఖోల మారుతి, దేవ్ సోత్ రెడ్డి, మూడ్ అభిలాష్, బొమ్మరాజు రాములు, సతీష్, జాదావత్ సుభాష్, మూడ్ శివ, మూడ్ సంతోష్, జాదావత్ చందు, జాదావత్ రూప్ల, జాదావత్ ప్రభు, మూడ్ పాండు, ప్రకాష్, దేవిదాస్, మూడ్ అభిలాష్, ఖోల విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు స్కూటీ ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం

## - కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 09, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని సాగర్ హైవే పైన బైకు స్కూటీ ఢీకొని పోలే శివ వయస్సు 36 తండ్రి పోలే నరసింహ, యాచారం నుంచి తన స్వగ్రామమైన కొత్తపెల్లి గ్రామానికి వెళ్తుండగా, సమయం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో,తక్కల్లపల్లి గేటు సమీపంలో దేవరకొండ నుంచి వచ్చే స్కూటీ బైకు అతివేగం, అదుపుతప్పిన బైక్ ఢీకొట్టడంతో పోలి శివ అక్కడికక్కడే మరణించాడు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరు అవుతున్నారు. భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లుగా స్థానికులు తెలిపారు. స్కూటీ అతను దేవరకొండ నివాసిగా గుర్తించినట్లు పోలీసుల వివరాల ప్రకారం తెలియపరిచారు.

# కీల మైసమ్మకు ప్రత్యేక పూజలు

- బోనాల ఉత్సవాల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆది శ్రీనివాస్, కేఎల్ఆర్ & డిబిఆర్
- ప్రజలకు వాతావరణం అనుకూలంగా మారాలని కాంగ్రెస్ నేతల వేడుకోలు



**ఆర్కే పురం, ఆగస్టు 09, నేటి శుభోదయ :** ఆర్కేపురం/ ఎన్టీఆర్ నగర్/ సరూర్నగర్ డివిజన్ల ఆరాధ్య దైవ్యం కీల మైసమ్మ తల్లికి తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... వర్షాలు పడాలని రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరుణ యాగం చేస్తున్నారని చెప్పారు.సకాలంలో వానలు పడి రైతన్నలు, ప్రజలు, రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చల్లని తల్లి కీలమైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కె ఎల్ ఆర్ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, టీపీసీసీ సభ్యులు దీపా భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి, వక్కలంక శ్రీనివాస్ రావు, గుల్షన్, ధనరాజ్, చిక్కుల్ల శివ, సురేష్ రెడ్డి, లీడ్ అప్పారావు, అరవింద్ పాలుగోన్నారు.

# వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



**వనస్థలిపురం, ఆగస్టు 09, నేటి శుభోదయ :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గొని శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.